# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023

JOGULAMBA GADWALA

పేజీలు : 12
PAGES


- తెలంగాణను ఎండబెట్టిన వారికి అవకాశమివ్వాలా?
- రాహుల్.. కుటుంబ పాలన అంటే మీదే..
- రాసిచ్చిన స్క్రిప్ట్ చదివే వారికి ఏం తెలుస్తుంది
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వివరాలు 8లో..



మహబూబ్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

## విమర్శిస్తే నాయకులవుతారా?

నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను విమర్శిస్తే నాయకులవుతారా అంటూ ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తో కలిసి బుధవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. కుటుంబ పాలన గురించి మాట్లాడే అర్హత రాహుల్‌గాంధీకి లేదన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ.. ఇలా మీరంతా ఒక్క కుటుంబం కాదా అని పేర్కొన్నారు. తెలంగాణ ఇవ్వడంలో జాప్యం చేసి వందలాది మంది చావులకు కారణమైన కాంగ్రెస్‌కు రాష్ట్రం లో చోటు లేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ, మైనార్టీలను రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారన్నారు. రాహుల్ గాంధీ పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్‌ఎస్‌దే హ్యాట్రిక్ విజయమన్నారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 1*



2018లో ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 44వేల ఓట్ల మెజార్టీ





# రికార్డు రిజల్ట్

అలంపూర్ కాంగ్రెస్ కంచుకోటకు బీఆర్‌ఎస్ బీటలు కొట్టింది. నియోజకవర్గం నుంచి 12 సార్లు హస్తం పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయినా వారి హయాంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. దీంతో జనం కారును ఆదరించడంతో 2018లో ఈ గడ్డపై గులాబీ జెండా ఎగిరింది. తర్వాత నాలుగున్నరేండ్లుగా అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా పరుగులు పెట్టాయి. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో విద్య, వైద్యంతోపాటు పల్లె, పట్నాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. తుమ్మిళ్ల ఎత్తిపోతలతో సాగునీరు పారింది. అనతి కాలంలోనే అభివృద్ధికి పునాదులు వేస్తూ మెరుగైన పాలన అందించింది. తెలంగాణ ప్రభుత్వం పాలన బాగుందని సీఎం కేసీఆర్ సాహో అంటూ జనం బీఆర్‌ఎస్‌కే జై కొడుతున్నారు. చేసిన అభివృద్ధే మళ్లీ త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గులాబీ పార్టీకి అనుకూలించి ఏకపక్ష తీర్పు ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

– అలంపూర్, నవంబర్ 1

వివరాలు 4లో..

- అలంపూర్ కాంగ్రెస్ కోటకు బీటలు
- గత ఎన్నికల్లో కారు జోరుకు హస్తం కుదేలు
- నాలుగున్నరేండ్లలో ప్రగతి పరుగులు
- ఎత్తిపోతల పథకాలతో సాగునీరు
- విద్య, వైద్యానికి పెద్దపీట
- అభివృద్ధి, సంక్షేమంతో బీఆర్‌ఎస్‌కే జై

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని.. ప్రగతికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా వచ్చి చేరుతున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులతోపాటు పలువురు కౌన్సిలర్లు, సంఘాల నాయకులు 900 మంది గులాబీ పార్టీలో చేరారు.

- గద్వాల, నవంబర్ 1

## బాధ్యతగా పనిచేయాలి

- ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయొద్దు
- జోగులాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి
- శిక్షణకు హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు

8



మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రగతికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి రాక
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

8



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, మహిళలతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి